# నూతన మిషనల్ సమాజమును ప్రారంభించుట

## మెట్లు

### 1 ఎంచుకోండి

ఎక్కడ? యేసు గురించి తెలుసుకోవలసిన మీకు దగ్గరలో ఉన్న ఒక సమాజము.



ఎవరు? మిమ్మల్ని ఆ సమాజానికి అనుసంధానం చేయగలిగిన ఒక సమాధానకర వ్యక్తి.



ఎవరితో? రెట్టింపు అయ్యేటట్లు బలపరచబడబోతున్న ఒక తిమోతి.

### 2 చూపించండి

10 లేదా అంతకంటే ఎక్కువమంది ఉన్న ఒక గుంపులో **యేసు** చలనచిత్రమును చూపించండి మరియు యేసు గురించి మరింత తెలుసుకొనుటకు మరలా రమ్మని ఆహ్వానించండి.






### 3 మొదలుపెట్టండి

మూడు మూళ్ల 3/3 శిష్యత్వ తర్ఫీదు ప్రక్రియ ఉపయోగించి మీ మిషనల్ సమాజ సమావేశాన్ని ప్రారంభించండి.

### 4 రెట్టింపు చేయండి

వారి సొంత మిషనల్ సమాజాన్ని ప్రారంభించడానికి మీ తిమోతిని పంపించండి.



## ముఖ్య పదాలు

### సమాధానకర వ్యక్తి

గౌరవప్రదమైన వ్యక్తి, ఆత్మీయ ఆసక్తి కలిగి తన స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను **యేసు** అనే చలనచిత్రం చూడటానికి ఆహ్వానించాలనే ఇష్టత కలిగిన వ్యక్తి. (లూకా 10:6)

### తిమోతి

బోధింపదగిన విశ్వాసి, నమ్మకస్తుడు మరియు మిషనల్ సమాజాన్ని రెట్టింపు చేయడానికి అందుబాటులో ఉన్నవాడు. (తిమోతి 2:2)

### మిషనల్ సమాజము

అభివృద్ధి చెందుతూ, అనేక క్రొత్త ఆత్మీయ సమాజాలు ప్రారంభించడానికి పనిచేసే, దాదాపు విస్తరించిన కుటుంబం అంత పరిమాణంలో ఉండే ఒక ఆత్మీయ సమాజం.

# మిషనల్ సమాజ సమావేశం కొరకు 3/3 శిష్యత్వ నిర్మాణం

## వెనుకకు చూచుట

వెనుకకు చూచుట అనగా ఒకరి పట్ల శ్రద్ధ వహిస్తూ దేవుని విశ్వాసనీయత మరియు పరస్పర అభివృద్ధియందు అననందించుట ద్వారా సమాజాన్ని నిర్మించుట.

### శ్రద్ధ

మీ జీవితాల నుండి (ఆరోగ్య సమస్యలు, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఆత్మీయ అవసరతలు, మొ.) పంచుకొనుట మరియు ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయుట.

### ఆరాధన

పాట, వాయిద్యము, నాట్యము లేదా సాక్ష్యము ద్వారా దేవుని మహిమ పరచుట.

### దర్శనము అందించుట

యేసుకు మెరుగైన అనుచరునిగా ఎలా ఉండాలి మరియు క్రీస్తు కొరకు ఇతరులను చేరుటకు మీ సమాజం ఏమి చేయగలదు అనేది పంచుకొనుట.

### జవాబుదారీతనం కలిగియుండుట

వాక్యమునకు మీరు ఏవిధంగా విధేయత చూపిస్తూ ఇతరులను శిష్యులుగా ఎలా చేస్తున్నారో పంచుకొనుట.

## పైకి చూచుట

పైకి చూచుట అనగా, అందరూ కలిసి దేవుని మాటలు వినుట. మీ టాబ్లెట్ లేదా స్మార్ట్ ఫోన్ ఉపయోగించి, జీసస్ చలనచిత్రం నుండి తరువాతి భాగం చూచుట మరియు దాని గురించి చర్చించుట.

**మెట్లు**

1. **చూపించండి:** భాగమును రెండు సార్లు చూడండి. × 2
2. **చెప్పండి:** భాగములోని కథను వారి సొంత మాటల్లో చెప్పమని సభ్యుల్లో ఒకరిని కోరండి.
3. **పూర్తి చేయండి:** కథలో ఏవైనా ఖాళీలు ఉంటే పూరించడానికి లేదా తప్పులు ఉంటే సరిచేయడానికి గుంపును అనుమతించండి.
4. **చర్చించండి:**
   - ఈ కథలో మీకు బాగా నచ్చింది ఏమిటి?
   - ఈ భాగంలో మనం దేవుని గురించి ఏమి నేర్చుకోగలము?
   - ఈ భాగములో మానవ జాతి గురించి మనం ఏమి నేర్చుకోగలము?
   - విధేయత చూపడానికి ఏదైనా సూత్రం లేదా ఆజ్ఞ ఉన్నదా?
   - విడిచిపెట్టవలసిన పాపం ఏదైనా ఉందా?
   - పాటించడానికి ఏదైనా మాదిరి ఉందా?

## ముందుకు చూచుట

ముందుకు చూచుట అనగా పాఠమును అన్వయించుకొనుట ద్వారా, కథను అభ్యాసం చేయుట ద్వారా మరియు కలిసి ప్రార్థన చేయుట ద్వారా మిషన్ లేదా పరిచర్య కొరకు సిద్ధపడుట.

### అన్వయించుకొనుము

- ఈ రోజు మనం నేర్చుకున్న విషయానికి మనం ఏవిధంగా స్పందించాలని దేవుడు కోరుతున్నాడని మీరు నమ్ముతున్నారో మీ గుంపుతో పంచుకోండి.
- మీ సమాజంలో ఈ కథ వినవలసిన వ్యక్తి గురించి ఆలోచించండి.

### అభ్యాసం చేయండి

- కథను ఒకరికి ఒకరు చెప్పుకొనుట.

### ఆహ్వానించండి

- నేటి కథను ఇతరులతో పంచుకొని వారిని తరువాతి గుంపు సమావేశానికి రమ్మని ఆహ్వానించండి.

### ప్రార్థన చేయండి

- మనం నేర్చుకున్నదానినిబట్టి దేవునికి వందనాలు చెప్పండి.
- మన సమాజంలో ఇతరుల కొరకు ప్రార్థన చేయండి.
- మీ గుంపులో ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేయండి.